శ్రీ గోదా దేవ్యై నమః

శ్రీ వ్రతము

(తిరుప్పావై అనువాదము)



గుండి వేంకటాచార్యులు



ప్రచురణ

హిత సాహితి

కామారెడ్డి.

ధర్మ దాతలు



శ్రీమదాండాళు శ్రీరంగ శేషశాయి
దయ నొసగుగాక ఏలబుద్ధయ్యా మరియు
పంపిరెడ్డి రాములు శ్రేష్టి వరుల కెపుడు
ఆయురారోగ్య సంపద అధికముగను.



ప్రతులు : 1000
సంవత్సరము : 1975
మూల్యము : రూ. 1-50

శ్రీ రామా ప్రింటింగ్ ప్రెస్,
తిలక్ రోడ్, కామారెడ్డి.



శ్రీ గోద

•• శ్రియై నమః ••

మరింగంటి శ్రీ రంగాచార్యులు
తర్క-విద్వాన్, M A, సంస్కృత-తెలుగు

అభినందనము

శ్రీ కృష్ణుని పతిగా కోరి నందవ్రజ కుమారికలు హేమంత ప్రథమ మాసమున ఒక వ్రతమాచరించినట్లు శ్రీ మద్భాగవతము తెలుపు చున్నది. ఈ వ్రతమునే ముప్పది రోజులు అనుష్ఠించి భగవంతుని కాత్మసమర్పణ మొనరించిన పుణ్యవతి శ్రీ గోదాదేవి ఈ వ్రతమును దెలుపుచు ఈ మహానుభావురాలు ముప్పది పాశురములతో నొక దివ్య ప్రబంధమును తమిళములో వనుగ్రహించినది. ఈ గ్రంథముపేరు "తిరుప్పావై" అనగా శ్రీ వ్రతము-మంచినోము-అని అర్థము చెప్పవచ్చును.

శ్రీ వైష్ణవ సంప్రదాయములో ఈ దివ్య ప్రబంధమునకు గల ప్రాధాన్యము, ప్రాశస్త్యము, ప్రసిద్ధి, ప్రచారము అనన్యసామాన్యము. ఈ గ్రంథములోని చివరిరెండు పాశురములనైనా అనుసంధింపనిదే ఏ శ్రీ వైష్ణవుని భగవదారాధనము పరిపూర్ణముకాదు.

ఇంతటి మహిమను సంతరించుకొనిన ఈ ప్రబంధమునేటి భాష లకో అనేకులచేత అనువదింపబడినది. ఐననూ దీని భావ బంధమునకు ముగ్ధులైన భావుకు లెందరో ఇంకనూ అనువదించుచునే ఉన్నారు.

" యత్ శ్రుణ్వతాం రసజ్ఞానాం
స్వాదు స్వాదు పదే పదే "

అవి ప్రకటింపబడిన శ్రీ మద్భాగవతము కంటెనూ మహా మధురమూ, భక్తి భావ భరితమూ ఐనది "తిరుప్పావై" దివ్య ప్రబంధము. ఇది సహజ-సహృదయతా శోభితుడగు మిత్రుడు శ్రీ గుండి వేంకటాచార్యుల దృష్టి ఆకట్టుకొనినది. దీనిలోని మధుర భావాల పునః పునః పరిశీలన వలన ఇతని హృదయమే స్పందించి, ద్రవించి, చివర కిలా అనువాద రూపమున విస్తరించినది. అందుకే గోదాదేవి భక్తి భార సంప్లుత హృదయమీతని గీతములలోని తెలుగు మాటలలో పరిపూర్ణముగా ప్రతిఫలించుచున్నది.

ఒక్కొక్క గాథను పదహారు పాదాల గీతమాలిక లోనికి పరివర్తనము చేయుటవలన అనువాదము కొంత బమ్మెరవారి భాగవతమువలె వివరణాత్మకమై విస్తరించినది. అందుకే అంతటా భావసాంద్రత, రసార్ద్రత అలముకొనినది పదమునకొక పాదముగా రచన సాగి తెలుగుతనమును ఒలకపోసినది-మచ్చునకు.

కార్మేని = మేచకాభ్రము వంటి నెమ్మేనువాడు.

చెంగణ్ = కోకనదములవంటి చక్షువులవాడు,

ఎన్నియో ఉదాహరింపవచ్చును.

సంస్కృతాంధ్రములలో చక్కని వ్యుత్పత్తి సంపాదించుకొని, సాంప్రదాయ చిక్కణమగు సరసశేముషి నలవరచుకొనిన మిత్రుని కృషి నెంతయో అభినందించుచున్నాను. సహృదయులీతని కృషిని ప్రోత్సహించవలయునని కోరుచున్నాను.

ఇట్లు

12-12-1974. మరింగంటి శ్రీ రంగాచార్యులు.

విన్నతి

—o—

తిరుమలేశ! నీ శ్రీపాద సరసిజముల
భక్తి నర్పింతు శ్రీవ్రత వర సుమమ్ము
నేను నీవాడ; నాకున్న దెల్ల నీదె.
ఇటుల సేవల నింక చేయించు కొనుము.

తిరుప్పావై (శ్రీవ్రతము) ను రచించినవారు శ్రీగోదాదేవి ఈమెకే ఆండాళు అని పేరు. శ్రీవిల్లిపుత్తూరులో శ్రీవటపత్రశాయి స్వామికి పుష్పమాలా కైంకర్యము చేయుచున్న శ్రీవిష్ణుచిత్తులకు ఈ గోదాదేవి తులసీ వృక్షము క్రింద జనక చక్రవర్తికి సీతాదేవి వలె లభించినది. శుక్ల పక్షమునందలి చంద్రునివలె దినదిన ప్రవర్ధమానయై చక్కని సౌందర్యమున శోభిల్లసాగెను. భగవంతునకర్పింపబడు పూలమాలలను ఈమె తండ్రికి దెలియకుండ తాను ధరించి తిరిగి యథా ప్రకారము బుట్టలో పెట్టుచుండెడిది.

ఒకనాడు విష్ణుచిత్తుడు చూచి పుత్రికను మందలించి పెరుమాళ్ళకు మాలలను తీసికొనిపోక విచారించుచు నిదురించిరి. వీరికి స్వప్నము నందు భగవంతుడు కనుపించి "మీ కుమార్తె ధరించుకొన్నందుననే అవి నాకు సంతోషము కలిగించుచున్నవి కావున ఆమె ధరించి తీసి వైచినవానినే నాకు సమర్పింపుడు" అని సెలవిచ్చిరి.

అపుడు విష్ణుచిత్తులవారు సాక్షాత్తుగా లక్ష్మీదేవియో, లేక భూదేవియో నాకు కుమార్తెగా అయినదని తలంచి ఆనందించిరి.

ఇట్టి ఆండాళు "శ్రియఃపతిని వరింతును, ఇతరుల నొల్లను" అను దృఢ నిశ్చయము గలదై పూర్వము గోపికలు కాత్యాయనీ వ్రతము చేసి

కృష్ణుని పొందిరని విన్నదై దానివనుకరించి శ్రీవిల్లి పుత్తూరునే వ్రేపల్లెగాను, అచ్చటి కన్యకలనే గోపికలుగాను; దేవాలయమునే నందగోపుల గృహముగాను, వటపత్రశాయినే కృష్ణునిగాను భావించి, ధ్యానించి, తన్భావనాపరికర్షముచే వెల్లివిరిసిన తిరుప్పావై గ్రంథమును గానము చేసి మార్గశీర్ష వ్రతము (శ్రీ వ్రతము) నొనరించెను. ఆ పిదప శ్రీరంగనాథుని వరించి యతని శ్రీపాదముల నంతర్భవించెను. ఇది ఆనాటి పాండ్యరాజగు వల్లభరాయలు, ప్రజలును సాక్షాత్తుగా జూచి కృతార్థులైరి.

ఈ గోదాదేవి అనుగ్రహించిన దివ్య ప్రబంధములు రెండు 1. తిరుప్పావై 2. నాచ్చియార్ తిరుమొళి ఈ రెండింటియందు ముప్పది పాశురములు (పాటలు)గల తిరుప్పావై మొదటిది, మరియు మిక్కిలి విన్నది. అయినను 'ఉపనిషత్సారము' అని ప్రసిద్ధిచెంది యున్నది ప్రతి పాశురము చివర 'ఎమ్బావాయ్' అని వచ్చుటచే వీనికి 'తిరుప్పావై' అని ప్రసిద్ధి కలిగినది. తిరుప్పావై — శ్రీవ్రతము అని అర్థము. ధనుర్మాసమున ప్రాతః కాలమున భగవదారాధనము చేయునప్పుడు ప్రతి నిత్యమును ఒక్కొక్క పాశురముగ నెలదినములు అనుసంధానము చేయుట వైష్ణవులందరికిని తెలిసిన విషయమే.

"వ్రతము చేయదలచిన కొందరు కన్యలు రాత్రులందు ముందుగా మేల్కొని కృష్ణధ్యానముతో పరుండియున్న ఇతరులను వారి యిండ్లకు పోయి మేల్కొల్పి వారితో కలసిపోయి శ్రీ కృష్ణుని మేల్కొల్పి తమ కోరికలను మనవిజేసికొని ఫలముపొందిరి" అని ఈ గ్రంథ సారాంశము.

ఈ తిరుప్పావై తమిళమున ఉత్తమోత్తమ కావ్యము, వస్తువు, అలంకారములు, రసము, ధ్వని, గుణములు రీతులు మొదలగునవి.

హృదయాహ్లాద కరములై యొప్పుచున్నవి. ఇంతియేకాక సర్వ వేద వేదాంతములందు ప్రతిపాదింపబడిన, ముముక్షువులకు మిక్కిలి కావలసిన రహస్యార్థములిందు తెలుపబడినవి. తిరుమంత్రమున (అష్టాక్షరి) గల మూడు పదములచే జెప్పబడు స్వరూపము, ఉపాయము, పురుషార్థము అనునవి వివిధ ప్రకారములలో వివరింపబడినవి. కావున నిది తిరుమంత్ర, ద్వయ, చరమశ్లోకములకు వివరణ గ్రంథము. ఇందు ప్రపన్నుల నిష్ఠాక్రమము, భగవంతుని అవతారక్రమములు, పర వ్యూహ విభవ అంతర్యామి అర్చా స్వరూపములు, అన్నియు నొక్కడే యనుటయు, ఈ కలికాలమున శరణాగతికి అందుబాటగు స్థానము అర్చాస్వరూప భగవంతుడే అనియు ఇంకను అనేక విషయములు తెలుపబడినవి. సంధ్యావందన మంత్రములు వివరింపబడినవి ఇట్లు చెప్పబడిన సర్వము తిరుప్పావై గ్రంథములోనే ఇమిడి యున్నదని చెప్పవచ్చును. శ్రీ భగవద్రామానుజాచార్యులవారు ఎప్పుడును తిరుప్పావై గ్రంథమునే అనుసంధించు వారట, కనుక వారికి తిరుప్పావై జీయర్ అని ప్రఖ్యాతి కలిగినది.

కామోత్కంఠత గోపికల్ భయమునన్ గంసుడు వైరక్రియా
సామగ్రిన్ శిశుపాల ముఖ్య నృపతుల్ సంబంధులై వృష్ణులున్
బ్రేమన్ మీరలు భక్తి నేము విదె చక్రిన్ గంటి మెట్లైనను
ద్దామ ధ్యాన గరిష్ఠుడైన హరిఁ జెందన్ వచ్చు ధాత్రీశ్వరా!

కాబట్టి ఏకాగ్రచిత్తులై ఏదో యొక కారణము చేత భగవంతుని యందు భక్తిగలవారలెవ్వరేని ఇహలోకమున ఆయురారోగ్య-ఐశ్వర్య పశు పుత్ర పౌత్రాది సంపత్తియు, అంతమున పరమపద ప్రాప్తియు బడయ గల్గెదరు.

ఈ తిరుప్పావై తమిళభాష యందున్నది. ఆ భాషరాని తెలుగువారికి బోధించుటకై చాలమంది పెద్దలు అర్థతాత్పర్యముల టీకామునను, పద్యములు పాటలరూపమునను తెలుగున వ్రాసియున్నారు ఇన్నియున్నను మరల ఈ దాసుడు వ్రాయుటకు కారణము దానియందలి ప్రీతియు, శ్రీగోదా శ్రీనివాసుల యందలి భక్తియేకాని వేరుకాదు. ఏటా మాసమునైనను గ్రంథము చదువుటయే ముఖ్యముగాని అట్టి యుద్దేశ్యము తోడనే గీతమాలికలుగా పాడుటకు. ఎలాగా తెలుగున సరళముగ చేసితి. ఎంతవరకు మూలభావములు ఇమిడినవో విజ్ఞులగువారే చెప్పవలయును. ఇందేమైన దోషములు పొరబడిన అవి అల్పజ్ఞుడనైన ఈ దాసుని వనియు, గుణము లేవియున్నను అవియెల్ల తల్లి యాండాళువిగాను గణించి పఠించి నన్ను కృతార్థునిజేయగలరని మనవి చేయుచున్నాను.

ఇది చదివి వినిపించిన వెంటనే ముద్రించుటకు తగు ప్రోత్సాహమేకాక ఆర్థిక సహాయమును జేసిన శ్రీ పలిపిశెట్టి రాములు శ్రేష్ఠిగారికి, శ్రీ పి. బుద్దయ్య శ్రేష్ఠిగారికి కృతజ్ఞతలు.

హిత సాహితీ సమితి ప్రథమ పూజా పుష్పముగా వెలువడ జేయుటలో తగురీతి తోడ్పడిన శ్రీ కే. వెంకటరెడ్డి మొదలగు సభ్యులకు కృతజ్ఞతలు.

కోరిన వెంటనే అంగీకరించి సరసమైన ధరకు చక్కగా ముద్రించి యిచ్చిన శ్రీ రామా ప్రింటింగ్ ప్రెస్సువారికి కృతజ్ఞతలు.

కవులకు ప్రోత్సాహము కలిగించువారు సహృదయులగు పాఠకులు. వారలకెందు లేశమాత్రమైనను గుణము కనిపించిన నేను ధన్యుడనని తలంతును.

సర్వే జనా స్సుఖినో భవంతు.
సమస్త సన్మంగళాని భవంతు.

ఇట్లు
భగవద్భాగవతాచార్య సేవాభిలాషి
గుండి వేంకటాచార్యులు

•• ఓం. ••

శ్రీగిరీశ కృపాపాత్రి శీలయుతుఁ
దప్రమాదమతుల యతీంద్రప్రవరుఁ
జ్ఞాన భక్త్యాది సుగుణ రత్నాకరులను
మదినిఁదలఁచెద రమ్యజామాతృమునుల. 1

శ్రీ రమానాథుఁడు మొదటఁ జెప్పఁబడుచు
నాథ యామున మునులను నడుమఁగలిగి
యస్మదాచార్య పర్యంతమయి వెలుంగు
గురుపరంపర నెదలోనఁ గొలుతుమిగుల. 2

మాధవ పదాబ్జ యుగ్మ రుక్మములకంటె
నితరముల గడ్డిగా నిత్య మెపుడు దలఁచె
నట్టి నాపూజ్య గురులు దయాసముద్రు
లైన రామానుజపదాల నాశ్రయింతు. 3

తల్లి దండ్రి సతులుసుతు లెల్ల సంప
దలని మాకులపతులుదేనిఁదలచి రట్టి
ప్రథమ కులపతి వకుళాభిరామమైన
శ్రీమదంఘ్రియుగ్మమ్ము నాశిరము దాల్తు. 4

భట్టనాథ భూత మహదాహ్వయుల యోగి
వాహ కులశేఖర పరస్య భక్తిసార
భక్తపదరేణు పరకాల భాష్యకార
మిశ్రుల వరాంకుశుల నిత్యమాశ్రయింతు. ౫



దామడనువదింపఁ దలచినయాతిరు
ప్పావుగ్రంథమునకుపక్రమింతు
సంప్రదాయములను జక్కఁగాఁదెలిసిన
వైష్ణవులకుభక్తిఁ బ్రణతిఁజేసి. ౬



నీళచనుగొండలన్ శయనించువానిఁ
దానుదాల్చిన పూమాలఁదాల్చువాని
శ్రుతుమేల్కొల్పి వేదాంత సిద్ధమౌ స్వ
పారతంత్ర్యమ్ము దెలిపి పైఁబడిసుఖించు
మాతృగోదకుఁబ్రణతుల మరల మరల
తల్లివాండాళువెప్పుడు దలతుఁదలతు. 7



3



అన్నవయల్

రాజహంసలు దిరుగు క్షేత్రములతోడ
వలరు శ్రీవిల్లి పుత్తూరు నవతరిల్లి
ప్రతిదినము చదువందగు పాశురములఁ
1 హారియగు తిరుప్పావు శ్రావ్యముగఁబాడి.
మొదటఁదనకొప్పుఁదుఱిమిన పూలమాలఁ
పిదప నంబెరుమాళ్ళకుఁ బ్రీతినొసఁగి
వివిధ కంకణములనొప్పు విష్ణుచిత్త
తనయ! 2 తపనీయ వర్ణ! గోదాలతాంగి!
"నన్ను నీవేడుకొందల నాథునకును
నాయకినిఁజేయుమో 3మదనా!" యటంచు
నేమిసాధించితివి దాని నేమఱక
తెలుపకుండునట్లు మనకతింపుమమ్మ!

---

1. మనోహరమైన
2. బంగారువంటి వర్ణము (కాంతి) గలదానా
3. మన్మథుడా.

4

మార్గళి

మార్గశీర్షము 1నిదుపూర్ణమైనదినము
2తటిని నీరాడ మీరు పోఁదలతురేని
నిజెలు కానియాడ నేర్పుంరంగనొప్పి
రండు పోదము రమణీయ 3రవణులార !
కలిమిపొంగిన గోకుల నిలయులార !
గాఢ భక్తి సంపదఁగల కన్యలార !
4వాతవేలాయుధుఁడౌ కర్కశస్వభావు
నైన శ్రీనందగోపుల యాత్మజుండు
5సుషమనయనాభిరామ యశోదయొక్క
6హరికిశోరము బోలిన 7యనుగు బిడ్డ
8మేచకాభ్రము వంటి నెమ్మేనువాడు
9కోకనదముంబోలు చక్షువులవాడు
10తపన చంద్రుఁబోలు వక్త్రమ్మువాడు
కృపను నారాయణుఁడు వాద్యమిచ్చునఁట
జాగుసేయక పోదము 11చానలార !
వ్రతమునకు రండు వేవేగ రమణులార !

---

1. చంద్రునితో నిండిన, 2. నదియందు, 3. ఆభరణములుగలవారు,
4. వాడియైన 'వేల్' అను ఆయుధముగలవారు, 5. అందమైన,
6. సింహపు పిల్ల, 7. ప్రియమైన 8. నల్లని మేఘము,
9. ఎఱ్ఱదామరలు, 10. సూర్యచంద్రులు; సూర్యునివంటి ప్రకాశము చంద్రునివంటి ఆహ్లాదము, ప్రతికూలుర సూర్యుడు, ఆశ్రితులకు చంద్రుడు, 11. కాంతలారా !

5

వై యం త్రు

—0—

ధాత్రియందుమజ్జీవింపఁదలచినట్టి
భాగ్యవతులార! మేమిట్లువాంఛఁగలిగి
ప్రీతినోచునోమునకు మావిధులవినుడు
దినముపేకువ జామునఁ దీర్థమాడి,
పాలకడలి [1] భోగీంద్రుపైపండుకొన్న
[2] పుండరీకాక్షు శ్రీపాదములనుబొగడి,
క్షీరమైననుద్రాగము [3] ఘృతముదినము
[4] దృష్టులందునఁగాటుక దిద్దుకొనము
కొప్పులందునఁబూలను గూర్చుకొనము
చేయతగనట్టి పనులను జేయఁబోము
హానికల్గించు కల్లలనాడబోము
పెద్దలకుఁజిన్నలకు యోగ్యవిషయములను
చేతనైనంతవఱకు ఇచ్చెదము మేము
బ్రతుకుఁదరియింపఁదలచి హర్షమునఁజేయు
వ్రతమునకు రండు వేవేగ రమణులార!
జాగుసేయక పోదముచానలార!

---

1. ఆదిశేషుడు, 2. లోతైనమంచినీటిలోఁబుట్టి, దృఢమైన నాళము గలిగి సూర్యకిరణములచే వికసించిన తెల్లఁదామరలఁబోలు నేత్రములు గల శ్రీమన్నారాయణునియొక్క, 3. నెయ్యి, 4. కన్నులు, 5. తగిన సంభావనాదులు.

6

ఓంగి

—0—

పెరిగిలోకాలఁగొలిచిన [1] పరమపురుషు
దివ్యనామముల్ బ్రీతిఁగీర్తించి మనము
వ్రతమనెపమ్ముచేత [2] నీరాడునెడల
ధరణియెల్లను [3] నీతిబాధలుదొలంగు
నెలకు మూడువానలుకల్మి నెలయఁగురియు
పొలములందువ్యాపించి వర్ధిలుచున్న
శెన్నెలను సస్యములమధ్య [4] చేపలురలి
పొరలఁ [5] జారునీలోత్పల పుష్పములను
విదురపోవుహాయిగను దుమ్మెదల [6] దిండు
భయపడకగోపబాలురు పాలుపిండ
బలిసియున్నపొదుగులను బట్టియీడ్వ
ఉన్నతములైన; [7] యౌదార్యయుతములైన
గోవులెల్లకుండలనిండఁ గురియుపాలు
ఎడతెగకనుండుఁ దఱుగక నెప్పుడుసిరులు
వేమజెప్పినమాటలు నిజమునమ్మి
వ్రతమునకు రండువేవేగ రమణులార!

---

1. వామనమూర్తియగు పరమాత్మయొక్క, 2. స్నానముచేయుచో, 3. అతివృష్టి, అనావృష్టి; మిడతలు, ఎలుకలు, చిలుకలు, మిక్కిలిదగ్గరలో నున్నరాజులను అను ఆరువిధములైన ఉపద్రవములను ఈతిబాధలందురు, 4 ఎగిరి 5 అందమైననల్లఁగలువపూలయందు, 6. సమూహము; 7. ఉదారస్వభావముతోకూడిన.

అ 4

—0—

వర్షనిర్వాహకుడవైన వరుణదేవ
[1] యుష్మదౌదార్యమును వీడకోయి సుంత!
[2] సింధువునజొచ్చి పీల్చి గర్జించియెక్కి
పూర్ణజగతికిఁగారణభూతుడైన
వాసుదేవుని [3] మంజురూపమ్ము వోలె,
[4] గాత్రమందున [5] శ్యామలకాంతినొంది,
బలముగలిగిన సుందర [12] బాహువులను
[6] కరములరు పద్మనాభుని [7] కరమునున్న
శ్రీసుదర్శనమువిధానఁ జెమ్ముమెఱసి,
పాంచజన్యముభాతి గర్జించి మించి
శార్ఙ్గ [8] ముక్త [9] నారాచ వర్షమ్మువోలె
జాగుచేయక కురియుమా జగతిలోని
ప్రజలు సుఖియించునట్లు, మార్గశిరవీక్ష
యందు మేము [10] మోదించి పీరాడునట్లు,
వర్షనిర్వాహకుడవైన వరుణదేవ!
మరలనొకసారి వినుమోయి మాదు [11] నుడుల.

---

1. నీయొక్క ఔదార్యమును; 2. సముద్రమును, 3. అందమైన,
4. శరీరమందు, 5. నల్లని, 6. మిక్కిలియొప్పు, 7. చేతియందున్న,
8. విడువబడిన, 9. బాణములయొక్క, 10. సంతోషించి,
11. మాటలను, 12. భుజములతో.

సహాయమై

—0—

శ్రీనివాసుడద్భుత గుణచేష్టితుండు,
ఉత్తరమధురా నగర 1 విభూత్తముండు;
అధికగంభీరమై 2 నిర్మలాంబువులను
నెసగుయమున గట్టున నివసించువాడు,
గోపవంశమ్మునకు 3 మణిదీపకుండు,
తల్లి 4 గుణవల్లి శ్రీయశోదమ్మకడుపు
నుల్లసిలఁజేసినట్టి దామోదరుండు,
వరమనులఘండునైన శ్రీవాసుదేవు
పారిశుద్ధ్యముతో దరిఁజేరి మనము
5 వికచపరిమళ సుమము లర్పించి భక్తి
వందనము సేసి నామముల్ పాడి మిగుల
చిత్తమందున, ధ్యానమ్ము సేయునెడల
అగ్నిలోన వేసినదూది యట్లువేగ
ముందువెనుకల పాపముల్ 6 బుగ్గియగును
మరలనొకసారి మామాట మదినిదలచి
శ్రీశునామముల్ సెప్పుకే చెలియలార !

---

1. విభు + ఉత్తముడు = రాజశ్రేష్ఠుడు, 2. స్వచ్ఛమైన జలములతో 3. రత్నదీపమైనవాడు, 4. గుణములతీగ, 5. వికసించిన సువాసన గల పుష్పములు.

9

ప్రశ్నం

—0—

కూయుచున్నవి [1] పులుగులు కొలకొలంచు
[2] విహగ వాహనుడైన [3] గోవిందుగుడిని
[4] ధవళవర్ణముగలిగి యుండజినిలేప
నూదబడునట్టి శంఖ [5] నినాదమీవు
వినుటలేదేమి! లేలెమ్ము పిన్నదాన!
[6] పూతనాస్తన విషదుగ్ధమున్ భుజించి
[7] సంధిబంధాలు విడునట్లు [8] శకటరూప
ధారియగు మాయరక్కసున్ దాచితన్ని
పాల [9] కడలిని [10] శేషతల్పమ్ము పైన
పవ్వళించి సమస్తప్రపంచమునకు
[11] హేతుభూతుడయినవాని హృదయమందు
నుంచుకొన్నమునివరులు యోగిజనులు
అల్లనల్లన మేల్కాని హరియటంచు
నెందరునుజెప్పు [12] స్తోత్రమహారవమ్ము
మాదుమదిఁజొచ్చి చల్లగామమ్ము లేపె
జాగుసేయక నోముకు సకియరమ్మ.

---

1. పక్షులు, 2. పక్షిని (గరుత్మంతుని) వాహనముగాగలవాడు
3. విష్ణువుయొక్క ఆలయమునందు, 4. తెల్లని రంగు, 5. శంఖధ్వని
6. పూతనయొక్క స్తనమునందలి విషముగలపాలు, 7. కీళ్లు, 8. బండి
యాకారముదాల్చినవాడు, 9. సముద్రము, 10. ఆదిశేషుడను పెజ్జ
11. కారణమైనవాడు, 12 స్తోత్రముల గొప్పధ్వని.

కీశు కీశు

—0—

కీచుకీచుమనుచునెల్ల 1 కెలకులందు
కలసిమెలసి భారద్వాజ 2 ఖగచయమ్ము
మాటలాడెడు 3 నవ్యక్త మధుర రుతము
వినుటలేదేమి మరిలేవి పిన్నదాన!
4 శ్లాఘ్యగంధ భరిత మనోజ్ఞమ్ములైన
5 కబరులనొప్పు గోపికా కాంతలెల్ల
కాసులను బుత్తెలను ఘల్లుఘల్లు మనగ
చేతులనుజాచి కవ్వమ్ము చేతఁబెరుగు
చిలుకుచున్నట్టి 6 ఘోషమ్ము చెవినిబడదె
అంగనలకెల్ల నాయకివైనదాన!
మోక్షదాత నారాయణ మూర్తియైన
కేశవుని మేము కీర్తింపఁ 7 గెలనువినుచు
నిదురపోవుచునుండుట నీకుఁదగునె
త్వరగనోసి 8 తేజస్విని! తలుపుదెరవు
బ్రీతుకఁదరియింపఁదలచి హర్షమునజేయు
వ్రతమునకు నాలసింపక రమ్ము చెలియ!

---

1. చోటులందు, 2. పక్షుల సమూహము, 3. ఇంతయని తెలియరాని తీయనైనధ్వని, 4. పొగడదగిన పరిమళముచేనిండి సుందరములైన 5. పిగలతో, 6. ధ్వని, 7. దగ్గర, 8. తేజస్సుకలదానా!

11

కీర్తి

—0—

తెల్లఁబడినది తూర్పుదిక్కు 1 చదలు
కొట్టములనుండి పశువులు కొంతసేపు
వదలఁబడి మంచుమూగిన పచ్చిగఱిక
2 మెసవఁదిగ్గుచున్నవి నాల్గుదెసలనవిగో!
మిగులనుత్సాహవంతులై మిగత 3 వనిత
లందఱునుబోవ పోనీయకడ్డగించి
పిన్నఁబిలువగ నిటవచ్చి నిలచినాము
ఓ 4 బహుకుతూహలివి ! 5 సాధుయువతి ! లెమ్మ
కృష్ణగుణచేష్టితములఁ గీర్తించి భక్తి
వ్రతమునకుఁదగిన 5 పఱికరాల్ 6 గ్రహించి
కేశిరక్కసు నోటిని 7 గీరివైచి
కంసచాణూర మల్లుర కండలొలిచి
8 నెగడుదేవాధిదేవు సన్నిధికినేగి
మనము సేవింప నయ్యయోయనుచు నతడు
9 జాలిగొని విచారించి రక్షణము సేయు
పరమసులభుడు 10 నాశ్రితవత్సలుండు.

---

1. ఆకాశము, 2. తినుటకు; 3, స్త్రీలు, 4. గొప్పకుతూహలముగల దానా! 5. మంచిచక్కనైన యౌవనముగల స్త్రీ! 6. సాధనములు, 7. తీసికొని, 8. ప్రకాశించు, 9. దయవహించి, 10. ఆశ్రితులయందు వాత్సల్యముగలవాడు.

తెరా - జోలి

—o—

1 దివ్యమాణిక్యఖచిత మందిరమునందు
నలుదెసలరత్న దీపముల్ వెలుగుచుండ
2 బహువిధసుగంధ ధూపముల్ పరిమళింప
3 మృదుల సుమశయ్యపై నిదురించుచున్న
మామకూతురా! 4 మాణిక్యమయకవాట
బంధనము దీయుమా! వేగబయలుదేరు.
అమెనింక మీరయిన ఓయత్తగారు!
మేలు కొలుపవలదె, లేక మీకుమాత్రె
మూగదా? కాక చెవిటిదా? 5 ముద్దరాల!
అలసియున్నదా? కావలియందుగలద?
ఎక్కువగ నిదురింప మంత్రింపబడెన?
శ్రీనివాసుదద్భుతగుణచేష్టితుండు
చక్రపాణి వైకుంఠుడు శార్ఙ్గిశౌరి
6 కేశవుడు 7 మాధవుండును కృష్ణుడనుచు
శ్రీకు 8 తిరునామముల్ జాల చెప్పినాము
అమెనికనైన లేపుడో యత్తగారు!

---

1. దివ్యమైనమణులు పొదిగినిర్మించిన భవనమందు, 2. బాలావిధము లైన మంచివాసనగల ధూపముల్, 3. మెత్తనిపూలపాన్పు, 4. రత్నములు తాపిన తలుపుగడియ, 5. అమాయకురాలు (ఏమియుతెలియనిది) 6. బ్రహ్మశివులకు అధిపతి, 7. లక్ష్మీపతి, 8. శ్రేష్ఠమైనపేళ్లు.

నోత్రు

—0—

అద్భుతమ్మగు సువ్రతమాచరించి
1 నాకభోగాల సుఖియించు నట్టితల్లి!
తలుపుతీయనివారైన దయవహించి
మాటమాత్రము చెప్పరో మమ్ముగాంచి
2 లలితపరిమళ తులసీదళాలమాల
3 నౌదలందువఁదాల్చు నారాయణుండు
సంశ్రియించిన మనచేత 4 స్తవముగొనుచు
5 పూర్ణపురుషార్థములనిచ్చు పుణ్యమూర్తి
6 దాశరధిచేతమునుపు 7 కృతాంతునోటఁ
ద్రోయఁబడినట్టి కుంభకర్ణుండునీకు
నొసగెనాగొప్పనిదురఁ దానోడిపోయి
మిగుల 8 మితిమీఱునిద్దుర 9 వగలదాన!
మాదుజాతికి భూషణమైనదాన!
ఇటులనుండుట భావ్యమా? యింకనైన
తెరుకొనివచ్చి తలుపును దీయనీవు
అద్వితీయవ్రతము మంగళాంతమగును.

---

1 స్వర్గసుఖాలను, 2. సుందరమైన సువాసనగల తులసీదళముల దండ, 3. తలయందు, 4. స్తోత్రము, 5. పూర్తిగా ధర్మము; అర్థము, కామము మోక్షము అనువానిని, 6. శ్రీరాముడు, 7. యముడు, 8. అతిశయించిన, 9. విలాసముగలది (నటనగలది).

కత్తెర

—0—

లేఁగదూడల నీనిన లేఁతవైన
వేం యాల మందలపాలుపిండువారు
1 మత్సరగ్రస్తశాత్రవుల్ 2 మాయునట్లు
శౌర్యధైర్యాలతోఁ బోరు సలుపువారు
లేశమైనను దోషములేనివారు
నైనగోపుల జాతి 3 కడాని తీఁగ !
పుట్టలోఁ బండుకొన్నట్టి 4 భోగిపడగ
వంటి 5 కటితటిగఁదాన ! 6 వనమయూరి !

అలసింపక వేగ మా యార్తిఁ జూచి
దిశలు శోభిల్లఁగా బయలుదేరి రమ్మ
ఎల్లచుట్టాలు చెలికత్తెలెల్లవచ్చి
నీవు 7 భవనాంగణమ్మున నిలిచియిపుడు
8 జలదవర్ణుని తిరునామములనుబాడఁ
గదలకుండగ మఱినోరు 9 మెదపకుండ
పవ్వళింపగ నీయభిప్రాయమేమి ?
చెప్పఁజాలవె 10 సిరిగల చిన్నదాన !

---

1. అసూయపడిన శత్రువులు, 2 నశించువట్లు, 3. బంగారుతీగ, 4. పాముపడగ, 5. పిఱుదు ప్రదేశము, 6. అడవియందలి ఆడనెమిలి 7. ఇంటివాకిలియందు; 8. మేఘము యొక్క రంగువంటి రంగు గలవాని, 9. కదలించకుండ, 10. సంపదగల.

కవైత్ర

—0—

పాలపిదుకని లేదూడబిత్తె-అచి
అందచ దాల తప దూడలంద-ంప
1 సతత భావనా తీవ్రితఁజనులమంతి
2 ఏకధారగా పాలు 3 స్రవింపఁదశిపి
4 పదవ మంతయు బురదగా 5 నెదుగుచున్న
6 పరిమితములేవి సిరిగలవాని చెల్లె!
శిరముపై మంచు గురియఁగ 7 సరకుగొనక
సీమవాకిలి గడపను నిలిచియుండి
కోపధమున 8 రమణీయలంకాధినాథు
9 నుగ్గుసేసిన 10సకల మనోహరాము
రాముఁగీర్తి చిపాడ నీవేమొ కోరు
కదపిమాటాడ విక నైన నిదురలెమ్ము
వేగరారమ్మ: ఇదియేమి పెట్టినిద్ర
ఏముపచ్చినామని యెల్లయిండ్లవారు
దెలిసికొన్నారు; మహి మగుర్తించివారు
కనుక మాయమ్మ లెమ్మ నోమునకురమ్మ.

---

1. ఎడతెగనిభావనయొక్క తీవ్రతచేత, 2. ఒకేధారగా, 3. కారగా, 4. ఇల్లంతయు, 5. వృద్ధిపొందుచున్న, 6. కొలతలేని, 7. లెక్కచేయక, 8. సుందరమైన లంకకు ప్రభువగు రావణాసురుని, 9. చంపిన 10. అందరి మనస్సులకు సంతోషము కలిగించు.

పుళ్ళి

—0—

పక్షిరూపమ్ము ధరియించివచ్చినట్టి
1 బకదనుజునోరుఁ జీల్చినవాసుదేవుఁ
బరమదుష్టుడౌ 2 దశకంఠు పదిశిరాల
గసికవలెగిల్లి వైచిన 3 కౌసలేయుఁ
గీర్తిఁబాడుచుఁబోయి 4 సంకేతమైన
స్థలముఁజేరిరి గోపికా 5 లలనలెల్ల
6 సితుడు పొడచూపె నస్తమించెనుగురుండు
పులుగులఱచుచు మేతకై పోవుచుండె
కలువ రేకులఁబోలు, జింకలనుబోలు
తెల్లఁదామరలందలి 7 తేంట్లఁబోలు
8 నమితరమణీయ రుచిర నేత్రములదాన!
ఇట్టియీమంచి దినమందు నింక నీవు
9 శీతజలముల స్నానమ్ము జేయకుండ
పడకలోఁబవ్వళించినావా? శుభాంగి!
కపటమును వీడి మాతోడఁగలసిరమ్ము
10 పరమకోమల మధురస్వభావురాల!

---

1. బకుడను పేరుగలరాక్షసునియొక్క నోటిని, 2 రావణునియొక్క
3. శ్రీరామచంద్రుని; 4 ముందుగామాటాడుకొని ఏర్పాటుచేసికొన్న,
5. స్త్రీలు, 6. శుక్రుడుదయించె, 7. తుమ్మెదలను; 8. మిక్కిలి సుందరమైన కాంతిగల కన్నులుగలదాన, 9. చల్లని నీళ్ళతో,
10. మిక్కిలి మెత్తనైన తీయని స్వభావముగలదాన!

17

ఉఙ్గళ్

—o—

మీపెరటి తోఁట [1] నడబావి [2] మేలినీట
ఎఱ్ఱ తామరపూల్ వికసించె మిపుడు!
నల్లఁ గలువలు [3] ముకుళించినవి లతాంగి!
[4] కావి చూర్ణము గలిపిన [5] గాఢవారిఁ
దడుపఁ బడిన కాషాయ వస్త్రములు దాల్చి
[6] అమిత పరిశుద్ధ ధవళ దంతములు గలిగి
ద్వారములు దీయ శంఖముల్ వలుక ద్విజులు;
[7] భగవదారాధనము సేయ వైష్ణవులును
పోవుచున్నారు తమ [8] తిరుక్కోవెలలకు
ముందుగా వచ్చి మమ్ము లేపుదునటంచుఁ
బూని స్వయముగాఁ బలికిన పూర్ణురాల!
లేచి రమ్మింక లజ్జయులేనిదాన!
తేనె లొలికెడి మాటల తేటదాన!
శంఖ చక్రాల తోడఁ [9] బ్రశస్తమైన
హస్తముల నొప్పు [10] పుండరీకాక్షుఁ బొగడ
వ్రతము నెఱవేఱు వేవేగ రమ్ము చెలియ.

---

1. నడచిపోవుటకు మెట్లేర్పరచిన బావి, 2, మంచి నీరునందు 3. ముడుచు కొనినవి, 4 ఎఱుపురంగుపొడి, 5. చిక్కని నీరు వందు, 6. మిక్కిలి స్వచ్ఛమై. తెల్లనైన పండ్లు, 7 దేవునిపూజ, 8. శ్రీకరమైన దేవాలయములకు, 9. శ్రేష్ఠమైన, 10. నారాయణుని.

ఎల్లే

—0—

చెప్పుల కింపుగఁ బలికెదు చిన్ని చిలుక!
ఏమి యిదియేమి యింక నిద్రించుటేమి?
చిల్లుమని పేర్కొనుచు [1]గోలచేయవలదు
వచ్చుచున్నాము [2]పరిపూర్ణ వనితలార!
పలుకు [3]నేర్పరి! నీ[4]యుక్తిపాటవమ్ము
మఱియు నీనోటి దురుసు మున్నెఱిగి నదియె
పరుష వాక్కుల మీరలే దురుసు వారు;
కాదు, మన్నింపు దేనెపో గడుసుదాన!
శీఘ్రముగ రమ్ము మా[5]గోష్ఠిఁ జేరి నిలుము
తెలుపు వేఱింక నేమైన గలదొ నీకు
ఎల్ల వారలు వచ్చిరా యేమి యిపుడు
వచ్చినారిట [7]గణియింపవచ్చు నీవు
చేయ వలసిన దేమిటి చెలియలార?
[8]కువలయాపీడ మదకరిఁ గూల్చినట్టి
దుష్ట కంసాది వీరులఁ ద్రుంచినట్టి
[9]మాయి శ్రీకృష్ణుఁ గీర్తింప [10]మగువరమ్ము.

ఇది మేలుకొలుపవచ్చిన గోపికలకు మరియు ఇంటిలోపడుకొన్న స్త్రీకి సంభాషణ రూపములో నడచును, 1. అల్లరి, 2. దేనియందును కొఱతలేని కాంతలార! 3. మాటలయందు నేర్పరి, 4. మాటలయందలి చాతుర్యము, 5. సంఘము, 6. వేఱే అభిప్రాయము, 7. లెక్కించి చెప్పు. 8. కువలయాపీడమను మదించిన ఏనుగును, 9. మాయగలవాడగు, 10. కాంత.

నాయగనాయ్

—0—

నాయకుండయియున్న శ్రీనందగోప
వరుని 1 కోవెల నెపుడుకాపాడువాడ!
2 శ్రీధ్వజ పటాలతోఁ బ్రకాశించునట్టి
3 రమ్య 3 తోరణ ద్వార సంరక్షకుండ!
4 రత్నఖచిత కవాట యంత్రమ్ముఁ దీయు
గోప బాలికల 5 నమాయకులము మేము
మాయగలవాడు 6 హరినీల మణులబోలు
7 మంజు వర్ణమువాడు 8 సమస్తశేషి
శ్రీకరములైన వాద్యవిశేషముల
మాకొసంగగ విన్ననేమాటయిచ్చె
నిదుర మేల్కొల్పి పాడ 9 సన్నిధికి నిపుడు
పరమ శుచులమై భక్తితోవచ్చినాము
స్వామి 10 ప్రతిషేధ వాక్కుల మొట్టమొదటె
అడ్డగింపకు మోస్వామి! యాగ్రహించి
11 స్నేహ వశమున 12 దృఢముగాఁ జేరియున్న
ద్వార బంధాలఁ దీయుమా దయ వహించి.

---

1. దివ్యమందిరము, 2. సంపత్కరమైన జెండాల సమూహముతో, 3. సుందరమైన తోరణములుగల ద్వారమును కాపాడువాడా! 4. రత్నములు పొదగబడిన ద్వారముయొక్క అడ్డుగడియను, 5. అజ్ఞానులము, కపటములేనివారము, 6. ఇంద్ర నీలమణులు, 7. అందమైన రంగు-కాంతిగలవాడు, 8. అందరికినిస్వామియైనవాడు, 9. సమీపమునకు, 10. అడ్డగింపు మాటలతో, 11. స్నేహమునకు స్వాధీనమైన, 12. గట్టిగా.

అంబరమే

—0—

మంచి వస్త్రాలు [1] శీతల మధుర జలము
[2] జవము సత్వముఁ బెంచు [3] మృష్టాన్నములను
చాల ధార్మిక బుద్ధి నొసఁగి మాకు
స్వామి యైనట్టి నందగోపాల లెమ్ము
[4] ప్రబ్బలి లతలఁ బోల్ సర్వవనితలకును
[5] తలిరుటాకుగ నున్న ప్రధానురాల !
వంశ దీపమా ! [6] స్వామినీ ! వర యశోద !
మిగుల మామీద కరుణించి మేలుకొమ్ము
ఆకసమునంత [7] భేదించి యాక్రమించి
పెరిగి లోకాల గొలిచిన [8] పరమ పురుష!
[9] అఖిల దేవాదిదేవ ! దయా సముద్ర !
నిదురఁ జాలించి దయచేసి నీవులెమ్ము
ఎఱుపు బంగరు కడియాలు మెఱయుచున్న
శ్రీపదంబుల నొప్పెడు సిరిగలాడ !
ఓయిబలదేవ ! నీవు నీసోదరుండు
మేలుకొనుడు శీఘ్రముగ మమ్మేలుకొనుడు.

---

1. చల్లనైన తీయని నీళ్లు, 2. వేగమును బలమును, 3. మంచి
4 ప్రబ్బలియనునట్టి నదులలోనుండు చెట్లతీగలను, 5. చిగురాకు,
6. యజమానురాలా! 7. చీల్చి, 8. వామనమూర్తి (పురుషోత్తమా,)
9. దేవత లందరికిని దేవుడవైనవాడా !

ఉ స్తం

—o—

మదజలము గాదు 1 మత్త సామజముఁ బోలి
2 కలను నోడని దృఢభుజ బలముగలుగు
నందగోపుల కోడలా ! సుందరాంగి!
పరిమళము గల్గు నల్లని 3 కురులదాన!
దేవి! నీళరో! దయచేసి తెలుపు తలుపు
అఱచు చున్నవి కూడి కోళ్ళన్నిచోట్ల
బండిగురివెంద తీవల పందిరెక్కి
కూయు చున్నవెడతెగక కోయిలలును
అంద చందాల పూబంతి నమరి యున్న
వ్రేళ్లు గలదాన! కృష్ణుని విడవిదాన !
నీ మనోహరుండగు 4 హరి నామములను
తీయగా మేము గానమ్ము చేయువల్లు
5 అమిత కాంతిని మెఱియు చున్నట్టి నీదు
6 హస్త భూషణమ్ములు మ్రోగునట్లు వచ్చి
అరుణ కమలమ్ము బోలు శ్రీ 7 కరముచేత
తలుపు తీయుమా 8 హర్షించి త్వరగ నీవు.

---

1. మదించిన ఏనుగు, 2. యుద్ధమందు, 3. వెంట్రుకలు, 4. కృష్ణుని యొక్క పేరులను (గుణ చేష్టలను) 5. అధికమైన కాంతితో. 6. చేతి నగలు (కంకణమ్ములు మొదలగునవి) 7. చేయి, 8. సంతసించు,

22

క్షుత్రం

—0—

నలుదిసల [1]దివ్వె కంబాలు వెలుగుచుండ
[2]చారు దంతంపు కోళ్ళ మంచమ్ముపైన
చాల మెత్తనై [3]ఐదు గుణాల నొప్పు
శయ్య మీదెక్కి, [4]గుచ్ఛ గుచ్ఛములు గాగ
[5]వలరు పువ్వుల కొప్పును గలిగి నట్టి
నీళ కుచములఁ దనమీద నిలుపు కొనుచు
పవ్వళించిన సువిశాల వక్ష! కృష్ణ!
నోరు తెఱుపుము ఒకమాట నుడువు మీవు
[6]కరము [7]విరివియౌ కాటుక కనులదాన!
శ్రీశు [8]విశ్లేష మిసుమంత సేపుగూడ
ఓర్చుకోనట్టి [9]నప్పిన్న! ఓ పిరాట్టి!
నీవు నీపతి హరి యొక్క నిమిషమైన
నీదు పడకను విడచిన నిలువలేవు
మీ స్వరూపాల కియ్యది మిగుల తగదు
వ్రతము నెఱపేటఁ [11]బురుషకారమ్ము జూపు
మేము సత్యమ్ము చెప్పుచున్నాము వినుము

---

1. దీపస్తంభాలు, 2. అందమైన ఏనుగు దంతములతో చేయబడిన 3. అందము, చల్లదనము, మెత్తదనము, సువాసన, తెల్లదనము అను ఐదు గుణములు, 4. గుత్తులు గుత్తులుగా, 5 వికసించిన, 6 మిక్కిలి 7. వెడల్పైన, 8. ఎడబాటు, 9. నీళాదేవి! 10. ఉపకారకురాలా! 11. సహాయము, *Recommendation*

23

ముప్పత్తు

—0—

తేజరిల్లు 1 ముప్పది మూడు దేవతలకుఁ
దొలుతఁ జేరి వారి భయమ్ముఁ దొలఁగఁద్రోచి
మేలు కలిగించు 2 బలియుఁడా! మేలుకొమ్ము
3 ఋజు గుణంబులవాఁడ! రక్షించువాఁడ!
మిగుల శక్తి సామర్థ్యముల్ 4 మించువాఁడ!
ఆశ్రిత జన విరోధుల కఠిక దుఃఖ
మొసగు విమలుఁడా! విద్దురమిండి లెమ్ము
5 కనక కలశాల వలె మృదుస్తన యుగమ్ము
అరుణ బింబ ప్రవాళ దివ్యాధరమ్ము
7 మంద హాసమ్ము 8 తను రమ్య మధ్యమమ్ము
క్రమ నప్పిన్న నామమ్ము గలిగి యొప్పు
శ్రీమహాలక్ష్మిఁ బోలిన చిన్నదాన!
స్త్రీత్వ పరిపూర్తి గలదాన! చెలియలెమ్ము
9 ఆలవట్టమ్ము నద్దమ్ము నందజేసి,
నీకుఁ బ్రియుడైన శ్రీకృష్ణు మాకు నొసగి
ఆతనితో మమ్ము నివుడె నీరాడఁ జేయు!

---

1. అష్టవసువులు, ఏకాదశరుద్రులు, ద్వాదశాదిత్యులు, ఇద్దరు అశ్వినీ దేవతలు; 2 బలవంతుడా! 3. చక్కని గుణములు; 4. అతిశయించు వాఁడ! 5 బంగారు కుండలు, 6. ఎఱ్ఱని దొండ పండువంటి, పగడము వంటి దివ్యమైన పెదవి, 7. చిరునగవు, 8. సూక్ష్మమైన అందమైన నడుము, 9. వింజామర.

ఏత్త

—0—

పాలు పిండగ నుంచిన పాత్రలందు
పొంగి పొరలి క్రిందికి జారి పోవునట్లు
ఎడతెగని పాలధార స్రవించువట్టి
1 పరమ సరళోన్నత బలిష్ఠ పశుగణాల
2 వగణితమ్ముగ పొందియున్నట్టి నంద
గోపుల కొమరుడా! మేలుకొనుము వేగ!
ఆశ్రితుల 3 పక్షపాతి యటంచు మిగుల
నిఖిల వేదమ్ములందు వర్ణింపఁ బడిన
మాట మదులకు నందని మహిమ గలిగి
జగతి జనియించు దివ్య తేజస్స్వరూప!
పరమ పురుషోత్తమా! నిద్ర వదలి లెమ్ము
శాత్రవుల్ నీదు ధాటికి శక్తి యుడిగి
వాకిటికి వచ్చి దీనులై పాదసేవఁ
జేయుచున్నట్లు మేమును జేరినాము
మంగళాశాసనమ్ము జేయంగ నిపుడు
త్వరగ మేల్కాంచి శ్రీకృష్ణ! కరుణఁ జూడు,

---

1. మిక్కిలి యుదారములైన, ఎత్తైన, బలముగల పసుల మందలను,
2. లెక్కింపరాకుండ 3. అభిమాని, 4. వాక్కునకు, మనస్సునకు అందని గొప్ప సత్వముగలవాడ! ఆశ్రయించిన భక్తులయందు పక్షపాతముగలవాడ.

అ జ్గణ్



[1] పరమ రమణీయ సువిశాల వసుధ నేలు
[2] మనుజ నాధులు [3] భగ్నాభిమాను లగుచు
[4] నమ్రులై నీదు సింహాసనమ్ము క్రింద
నిలచి యున్నారు గుంపు గుంపులుగఁ జేరి
వారి వలె నీదు సన్నిధిఁ జేరినాము
వినయమున మిమ్ము శరణమ్ము వేడినాము
చిన్న గజ్జెల వోలె కొంచెమును విప్పి
[5] అరుణ కిరణాళి [6] సోకిన యంత [7] విచ్చి
[8] కరము సొంపైన క్రొత్త తామరల బోలి
అధిక [9] వాత్సల్యమున నెఱ్ఱనైన కనుల
దెఱచి చూడవా! యిసుమంత బీద జనుల
[10] ఇందుడును సూర్యుడును ఉదయించు నట్లు
సుందరములైన రెండు [11] చక్షువుల విప్పి
కరుణతో మమ్ము కొలఁదిగాఁ గాంతురేని
[12] దురిత జాలమ్ము లెల్లను దొలఁగి పోవు
వ్రతము నెఱవేఱు మిగుల హర్షమ్ము గలుగు.

---

1. మిక్కిలి సుందరమైన, విశాలమైన భూమిని, 2. రాజులు, 3. దురభిమానము వదలిన వారై, 4. వినయవంతులై, 5. ఎఱ్ఱని సూర్య కిరణముల సమూహము, 6. తాకిన, 7. వికసించు, 8. మిక్కిలి అందమైన 9 (బిడ్డల మీదనుండు) ప్రేమ, 10. చంద్రుడు, 11. కన్నులు, 12. పాపముల గుంపులు.

మృగారి

—o—

వాన కాలమునందు పర్వతపు గుహను
మంచిగా శయనించి నిద్రించుచున్న
వీర సింహము లేచి [1] యుద్వేల వృత్తి
[2] వహ్ని కణికలు రాలఁ దీవ్రముగఁ జూచి
[3] సురభికమ్మగు మెడమీది [4] జూలు నిక్క
నలు దిశలు సాచి కదలించి దులిపి మేను
బాగుగా [5] పిల్గి [6] జాడ్యమ్ము వదలి మిగుల
గర్జనముఁ జేసి గంభీర [7] గమన మొప్ప
బయలు దేరి వచ్చు నటుల పరమ పురుష!
నల్లని యవిసె పూల వర్ణమ్మువాఁడ!
నీవు నీ దివ్య [8] శయన మందిరము నుండి
బయటకు వేంచేసి విజయమ్ము నిచ్చు నట్టి
[9] సుభగ సింహాసనానఁ గూర్చుండి దయను
మేము వచ్చిన కార్యమ్ము [10] నేర్మి తోడ
[11] మదిని యోచించి కృపఁజేసి [12] మనుపు మమ్ము
వ్రతము నెఱవేఱు కరము ఫలమ్ము గలుగు.

---

1. అధికమైన వృత్తితో, 2. నిప్పు కణములు, 3. సువాసన గల, 4. వెంట్రుకలు; 5. ఒడలు సాచి, సాఁగి, 6. సోమరితనము, 7. నడక 8. నిద్రగది. 9. సుందరమైన, 10. నేర్పు. 11. మనస్సున విచారించి 12. కాపాడుము.

అష్టం

—0—

సాగి లోకాలఁ గొలిచిన స్వామీ! నీదు
1 మంజుల పదాంబుజములకు మంగళంబు
స్వయముగా నేగి రావణుఁ జంపినట్టి
2 మహిత యుష్మ చ్ఛౌర్యమునకు మంగళంబు
3 దైత్య శకటునిఁ జావగాఁ దన్ని నట్టి
4 మాన్యమైన మీ కీర్తికి మంగళంబు
5 వెలగ పండుపై 6 వత్సమున్ విసరి నట్టి
మంచి మీ శ్రీ పదాలకు మంగళంబు
గొడుగుగాఁ గొండ నెత్తిన గోప! నీదు
7 మధుర కరుణా గుణమునకు మంగళంబు
8 అహితుల జయించి ద్వేషమ్ము నడచు నీదు
9 మంజు హస్త కుంతమునకు మంగళంబు
ఇటుల మీ వీర చరితల నేము పాడి
పరమ పురుషార్థ 10 చయముల ప్రాప్తి కొఱకు
ఇపుడిటకు వచ్చితిమి వాని నిమ్ము దయను
మాటి మాటికి మీకిదె మంగళంబు.

---

1. అందమైన కమలముల వంటి పాదములకు, 2 గొప్పనైన మీ యొక్క పరాక్రమమునకు, 3. శకటాసురుని, 4 పొగడఁ దగిన, 5. కపిత్థాసురుడు, 6. వత్సాసురుడు, 7. తీయని దయ యనెడు గుణమునకు, 8. శత్రువులను, 9. అందమైన చేతి బల్లెము, 10 సమూహముల యొక్క.

ఒ రు త్రి

—o—

ఒక్క రాతిరి యందె నీవొక్క రితకుఁ
2 బిడ్డపై పుట్టి మరియొొర్తు పడకఁ జేరి,
బిడ్డపై దాగి 4 నెంకితిఁ బెరుగుచుండ
5 వరుల చేత నా కంసుడు సర్వము విని
యోర్వలేక 6 యభర్వమ్ము గర్వమొంది
7 చలమున నెటులైనను నిను జంపఁ దలప
8 వాని దుష్ట యత్నాలను వమ్ము సేసి
వాని గర్భమం దగ్నియు వలె వెలిగిన
9 సంశ్రితామిత వ్యామోహ చారు రూప!
భక్తితో మిమ్ము 10 నర్థింప వచ్చినాము
11 ఇష్ట పురుషార్థములఁ గృప నిచ్చితేని
శ్రీమహాలక్ష్మి 12 కర మపేక్షింపఁ దగిన
నీదు సంపత్తి మరినీదు 13 నిరుపమాన
బలము తేజముఁ బ్రీతితోఁ బాడి సంత
స్రము వొలగి పొందెదము సంతసమ్ము మేము
కరము నెఱవేఱి మానోము 14 ఘనత కెక్క.

---

1. దేవకీ దేవికి, 2, బిడ్డవై, 3. యశోదా దేవి, 4. చంద్రుని పత్ని, 5. గూఢ చారుల, 6. అధికము. 7. పట్టుదల, మోనములతో, 8. వ్యర్థ పరిచి, 9. ఆశ్రయించిన భక్తులందు అధికమైన వ్యామోహముగల అందమైన రూపము గలవాడా! 10. యాచింపనా, 11 కోరిన, 12. మిక్కిలి కోరఁదగిన, 13. సాటిలేని, 14. కీర్తికెక్క (గొప్ప తనము [illegible]

మాలే

—0—

ఆశ్రితులయందు వ్యామోహ 1మమరువాడ!
నీల మణిఁ బోలు తిరుమేన 2నెగడువాడ!
మార్గ శిరమున నీరాడ మాకు వలయు
3శిష్టు లొనరించు పనుల విశిష్ట వస్తు
4వితతి నాలకింతేనిఁ జెప్పెదము వినుము
ఎల్ల లోకము 5లదర ఘోషించు నట్టి
పాల వర్ణము 6భాతి ధావళ్య మొప్పు
నీ మహా పాంచజన్య 7సన్నిభములైన
శంఖ చయములు, మిగుల విశాలమైన
మహిత వాద్య విశేషముల్, మంగళమ్ము
పాడు వారలు 8భద్ర దీపాలు మరియు
9ధ్వజము 10మేల్కట్లు మొదలైన వాని నిమ్ము
ప్రళయ కాలాన సకల 11చరాచరాల
గర్భమున దాచి గాలికిఁ గదలి యాడు
మఱ్ఱి యాకున శయనించు 12మామహీశ!
త్వరగ సఫలమ్ము సేయుమా వ్రతము దయను.

---

1. ఒప్పువాడా! 2. ప్రకాశించువాడ, 3. పెద్దలు, 4. సమూహమును, 5 వణకునట్లు, 6 వలె, 7. సమానములైన, 8. మంగళ దీపములు, 9. జెండా, 10. చాందినీలు, 11 మాప్రభూ!, లక్ష్మీ భూదేవులకు పతియైన నారాయణా! 12. కదలునవి, కదలనివి.

కూడారై

—0—

ఆశ్రయించని వారల నణపఁ దగిన
దివ్య కల్యాణ గుణములఁ దేజరిల్లు
పుండరీకాక్ష! గోవింద! పురుషసింహ!
నిను గీర్తించి పురుషార్థ [1] తతులఁ బడసి
ఇమ్ము బొందెడు [2] సన్మాన మెల్ల వినుడు
అట్టి బహుమతితోడ నత్యంతముగను
జగము లెల్లను గొనియాడఁ జక్కగాను
కంకణము [3] అంగదమ్ములు [4] కర్ణికలును
[5] కర్ణ పుష్పంబుల్ మట్టియల్ కాలి సొమ్ము
లనఁగఁ దాల్తుము [6] బహు భూషణాళి మిగుల
విలువ చీరల ధరియింతు [7] మెలిమిఁ బిదప
[8] పరిమళ ద్రవ్యములు జేర్చి వండినట్టి
పాయసాన్నము మునుగగా నేయి వేసి
[9] కరము మోచేయి మీదుగాఁ గారుచుండ
కలసి తిందుము మీతో సుఖమ్ముగాను
వ్రతము నెఱవేఱు [10] హృదయ తాపమ్ము దీరు.

---

1 సమూహములను, 2 గౌరవము, 3. భుజకీర్తులు, 4 చెవినగలు, కమ్మల జతలు మొదలగునవి, 5. చెవులయందలి పుష్పములు, 6. పలు నగల గుంపును; 7. సంతోషముతో, 8. సువాసన వస్తువులు, 9 మిక్కిలి, చేయి, 10. మనస్సునందలి బాధ.

కఱవైగళ్

—0—

పసుల వెంబడి పోయి కాపరుల మగుచు
బ్రతుకు వారము 2 కడు ఘోర వనములందు
జ్ఞాన మిసుమంత యైనను లేనియట్టి
గొల్ల కులమందు నినుఁ గాంచు గొప్ప 3 సుకృతి
గలిగి యున్నాము, 4 గణియింప కొలదియైన
5 కొదవ లేనట్టి గోవింద! గోప బాల!
మాకు నీతోడ, మాతోడ నీకు 7 మనకు
గలుగు సంబంధ మెన్నడు దొలగ రాదు
తెలివి లేనట్టి యాడ పిల్లలము మేము
బ్రీతితోఁ జిన్న పేరునఁ బిలచినాము
6 కినుక బూనకు మామీద కృష్ణ దేవ
సత్య సంకల్ప! సకలాత్మ! సర్వ శేషి!
ఆశ్రితాధిక వాత్సల్య! 7 యబ్జనాభ!
8 పరమ పురుషార్థ చయముల కరుణగలిగి
9 ఆదరాభిమానమ్ములు నంది యిమ్ము
జన్మ తరియించు మానోము సఫల మగును.

---

1. కాయువారు, 2. మిక్కిలి భయంకరమైన అడవులందు, 3. పుణ్యము 4. లెక్కింపగా, 5. తక్కువ, 6. కోపము, 7. కమల నాభ, 8. గొప్పనైన పురుషార్థ సమూహములు, (ధర్మము, అర్థము, కామము మోక్షము అనునవి నాల్గు పురుషార్థములు ఇందులో మోక్షము పరమ పురుషార్థము), 9. ఆదరముతో, అభిమానముతో.

శిత్తమ్

మిగుల వేకువ జామున మేము వచ్చి
మిమ్ము సేవించి మరి మీదు 1 మృదు సువర్ణ
చరణ కంజాల మంగళాశాసనమ్ము
జేయు మా యభిప్రాయమ్ము 2 చిత్తగింపు
పసుల మేపుచు బ్రతుకెడు వంశమందు
అవతరించిన సులభుడవైన నీవు
3 అంతరంగ కైంకర్యములందు మమ్ము
4 అనుమతింపక పోరాదు హరి! ముకుంద!
నేడు వాద్య విశేషాలనే గ్రహించి
విడచి పోవంగ రాము గోవింద! నిన్ను
ఎల్ల వేళల జన్మ లేడేడులందు
5 శేష వృత్తిని మీతోడఁ జేరి మేము
6 వివిధ సంబంధములు గల్గి నెగడ వలయు
సేవ దేవరవారికే చేయ వలయు
ఇతర 7 వాంఛలఁ దొలగించి కృపను జూడు
అద్వితీయ వ్రతము మంగళాంత మగును.

---

1. కోమలమైన బంగారు (మంచి వర్ణముగల) కమలముల వంటి పాదములను, 2. దయచేసి వినుము, 3. అంతరంగ దాస్యములు (ప్రియమైన సేవలు). 4. అంగీకరించక, 5 దాస్య వృత్తి, 6. సంబంధములన్ని. (జన్య జనక (కార్య కారణ), రక్ష్య రక్షక, శేష శేషి, పతి పత్ని, జ్ఞాతృ జ్ఞేయ, స్వ స్వామి, ఆధారాధేయ, భోక్తృ భోగ్య, శరీర శరీరులను నవ విధ సంబంధములు. 7, కోరికలు.

వఙ్గక్కడల్

1 కలము లొప్పెడి 2 కడలిని జిలికి నట్టి
పరమ మాధవుఁ గేశవు శక్తిఁ జేరి
చంద్ర బింబము బోంటి ఆస్యమ్ము గలుగు
3 దివ్య భూషణ రాశితోఁ దేజరిల్లు
గొల్ల పడతుల స్తోత్రమ్ముఁ గూర్మి జేసి
గోకులమ్మునఁ 5 ప్రాప్యమ్ము గొన్న 6 వార్త
7 ధారుణీ కంఠహారపుఁ దరళ మనఁగఁ
8 బొలుచు శ్రీ విల్లి పుత్తూరు పురమునందు
మంచి తామర పూసల మాలఁదాల్చు
9 భట్టనాథుని సుత గోద పాడినట్టి
ముప్పది తమిళ 10 గీతాల దప్పకుండ
ఇలను జదివెడు వారు 11 మహీధ్రములను
బోలు నలు భుజా లెఱ్ఱ నేత్రాలు దివ్య
ముఖము గలిగి సంపత్పతి పూర్ణుడైన
12 శ్రీశు కృపచేత లభియించి యిహపరాల
12 నిర్భరానంద సుఖముల నెగడు చుంద్రు,

---

1 ఓడలు. 2. సముద్రమును, 3 దివ్యమైన ఆభరణముల సమూహము, 4. స్త్రీలు; 5. జీవులు పొందఁదగిన దానిని భగవత్కైంకర్యమును, 6. సంగతిని, 7. భూదేవి మెడయందలి హారము నడుమ మన్న నాయక రత్నము, 8. ప్రకాశించు, 9. విష్ణుచిత్తుల కూతురు, గోదాదేవి, 10. తమిళములో పాశురము లందురు, 11. పర్వత శిఖరములను, 12. శ్రియఃపతి, 13. సంపూర్ణమైన.

స్వ వి ష య ము



¹ సంప్రదాయజ్ఞులైన యాచార్య వరుల
వ్యాఖ్యలను జూచి తెనుగున వ్రాసినాడ
ఎల్ల వారల యాదర మ్మెలమి బడసి
తల్లి యాండాళు దయను వర్ధిల్లు గాత!
కాశ్యపస గోత్రజుడ ² విష్ణు గావ రతుడ
కోన యప్పల శిష్యుడ గుండి కులుడ
శ్రీనివాస యాజ్ఞికుల ప్రియ సుతుండ
వేంకటాచార్య నామము వెలయువాడ
నరహరి స్వామి యల్లుడ నారసింహ
సోదరుడ నుపన్యాస కోద్యోగ యుతుడ
కృష్ణమార్య శతవధాని కృపను గొన్న
³ భాష్యకార సిద్ధాంత ప్రభావితుండ
ఆర తిరుప్పావు గ్రంథమ్ము భక్తితోడఁ
తెలిసినట్టుల వ్రాసితిఁ దెనుగునందు
తప్పు లెంచక దాసుని దయదలంచి
ఎల్ల వేళల బ్రోవుమా కృష్ణదేవ!

---

1. వైష్ణవ సంప్రదాయములను చక్కగా దెలిసినవారు. 2. విష్ణువును స్తుతించుటయందు ఆసక్తి గలవాడను, 3 భగవద్రామానుజాచార్యులు స్థాపించిన విశిష్టాద్వైత సిద్ధాంతముచేత.

మంగళహారతి



హారతనుచు చెలులు పాడరే । శ్రీయాండాళు
అరసి ముగ్ధసి మీరు వేడరే ॥
కోరికలర బంగారు గొప్పనైన పళ్ళెరములో
దాను మాణిక్య దీప సమితమంచి కేల బూని ॥ హా ॥

తులసి వనమునందు ద్రవ్యగా, శ్రీభట్టనాథ
తెలిమి బాలయై జనించెగా ।
వసిన నాథుడైన శ్రీమన్నారాయణుని గూడి
ఇలలో తనకు భర్తగాను ఇచ్ఛయించుకున్న సతికి ॥ హా ॥

కొప్పునున్న విరుల సరులనూ, రంగపతికి
ఒప్పుగాను బంపి పిదపనూ ।
ముప్పది పాటలు మరి యొప్పు యున్న తిరుప్పావు
ఒప్పుగాను గొప్పవారుని మెప్పు బడసియున్న సతికి ॥ హా ॥

మాసములలో వన్నెకెక్కెనా, శ్రీధను
ర్మాసమంచు నెంచు ముదమునా ।
దానమాన మైన గొల్ల భామినులను గూడి వ్రతము
జేసి రంగ విభుని పెండ్లి జేసికొన్న కన్నియకు ॥ హా ॥

ఎన్నరాని మహిమ గలదటే, దీనికన్న
పన్నుతాంగి జగతి లేదటే ।
తిన్నగాను తనను నమ్మియున్నవారి బ్రోవదలచి
పన్నుగాను చెన్నూరమున్న వన్నెలాడి కెపుడు ॥ హా ॥

(దీనిని చెన్నూరు వాస్తవ్యులైన పూర్ణాబాయమ్మగారు వ్రాసిరి.)